గ్రామాల రూపురేఖలు మారాయి



కందుకూరు: జాతీయ పతాకాలతో ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు



కందుకూరు: జాతీయ జెండావిష్కరణలో ప్రజాప్రతినిధులు, విద్యార్థులు



కందుకూరు: కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు

- ఘనంగా పల్లెప్రగతి దినోత్సవం
- పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన ప్రజాప్రతినిధులు
- పంచాయతీల్లో జాతీయ పతాకం ఆవిష్కరణ

కందుకూరు: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కందుకూరు గ్రామంలో గురువారం పల్లె ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులతో కలిసి గ్రామంలో జాతీయ జెండాలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. సీసీ రోడ్లు, భూగర్భడ్రైనేజ్, వీధి దీపాలు, హరితహారం ద్వారా మొక్కల పెంపకం, నర్సరీల ఏర్పాటు, చెత్త సేకరణ వంటి పలు పథకాలను అమలు చేయడంతో పల్లెలు పరిశుభ్రంగా మారాయని కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, సర్పంచ్ శమంతకమణి, ఎంపీటీసీ సభ్యుడు రాజశేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు కార్తీక్, మోహన్‌రెడ్డి, రాంరెడ్డి, పూజిత, సుధాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆకులమైలారంలో..

మండల పరిధిలోని ఆకులమైలారంలో గురువారం స్థానిక సర్పంచ్ గొరిగె కలమ్మరాజు ఆధ్వర్యంలో పల్లె ప్రగతి దినోత్సవాన్ని నిర్వహించి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి గ్రామంలో డంపింగ్ యా ర్డు, శ్మశానవాటిక, నర్సరీ, పార్కు సందర్శించి బతుకమ్మ ఆటలు ఆడారు. పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి వారికి నూతన వస్త్రాలు అందించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యురాలు అచ్చన పద్మపాండు, ఉప సర్పంచ్ రాంరెడ్డి, వార్డు సభ్యులు అచ్చన మల్లయ్య, మహేశ్వర్, మహేందర్, అమరేందర్‌రెడ్డి, జ్యోతికృష్ణ, తిరుమల వీరేష్, మాజీ ఉప సర్పంచ్‌లు రాజు, అంజయ్య, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మహేశ్వరం మండలంలో..

మహేశ్వరం: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం పల్లె ప్రగతి దినోత్సవాన్ని ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీల్లో జాతీయ జెండాలను ఎగురవేసి గ్రామంలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. పంచాయతీ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఎంపీపీ రఘుమారెడ్డి, వైస్ ఎంపీపీ సునీతానాయక్, ఎంపీడీఓ నర్సింహ, ఎంపీఓ రవీందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్, పలువురు డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మహేశ్వరం: పెండ్యాలలో పల్లె ప్రగతి వేడుకలు



మహేశ్వరం: పంచాయతీ కార్మికులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు



మహేశ్వరం: గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ నర్సింహ

నేడు పట్టణ ప్రగతి దినోత్సవం

తుక్కుగూడ: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో పట్టణ ప్రగతి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం 8గంటలను స్థానిక బస్టాండ్‌లో ముగ్గుల పోటీలు, 11 గంటలకు మున్సిపాలిటీ వ్యాప్తంగా గత తొమ్మిదేళ్ల నుంచి చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు బ్యానర్స్, ప్లకార్డ్స్‌తో పదర్శన, ర్యాలీ అనంతరం మానవహారం, మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, మున్సిపాలిటీ ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలన్నారు.

నేడు జల్‌పల్లిలో మంత్రి పర్యటన

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలో రూ.4.16 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం మంత్రి సబితారెడ్డి శంకుస్థాపన చేయనున్నారని మున్సిపల్ కమిషనర్ ఎస్.వసంత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 12వ వార్డులోని శ్రీశైలం హైవేపై రూ.55 లక్షల వ్యయంతో చేపట్టనున్న మంచినీటి పైప్‌లైన్ పనులకు, రూ.25 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. 14వ వార్డులో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు పనులు, 13వ వార్డులో రూ.35 లక్షలతో సీసీ రోడ్డు, 11వ వార్డులో రూ.92,44 లక్షలతో మంచినీటి పనులు, 23వ వార్డులో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పైప్‌లైన్ పనులు, 24వ వార్డులో రూ.20.50 లక్షలతో సీసీ రోడ్డు, క్యుబా కాలనీలో రూ.11 లక్షలతో సీసీ రోడ్డు, రూ.5.50 లక్షలతో డ్రైనేజీ పైప్‌లైన్, 25వ వార్డులో సీసీ రూ.25 లక్షలతో సీసీ రోడ్డు, 27వ వార్డులో రూ.5.50 లక్షలతో డ్రైనేజీ పైప్‌లైన్, రూ.11.60 లక్షలతో సీసీ రోడ్డు, 26వ వార్డులో రూ.25 లక్షలతో సీసీ రోడ్డు, 5వ వార్డులో రూ.25 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని సరూర్‌నగర్ డివిజనల్ ఇంజినీర్ కే.రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ పెద్దఅంబర్‌పేట, లక్ష్మారెడ్డిపాలెం ఫీడర్ల పరిధిలోని కాలనీలలో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని డీఈ కోరారు.

మహిళా సంఘాల బలోపేతమే లక్ష్యం

సర్పంచ్ యాలాల శ్రీనివాస్



మహిళా సంఘం సభ్యులకు చెక్కు అందజేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్

కందుకూరు: మహిళా సంఘాల బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని బాచుపల్లి సర్పంచ్ యాలాల శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని బాచుపల్లిలో గ్రామానికి చెందిన నవయుగ మహిళా సంఘానికి మంజూరైన రూ.20 లక్షల రుణానికి సంబంధించిన చెక్కును డీఆర్‌డీఏ అధికారులు సర్పంచ్ చేతుల మీదుగా అందించారు. అనంతరం పల్లె ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించి పంచాయతీ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కె.ప్రేమలతాబాల్‌రెడ్డి, ఏపీఎం కవిత, పంచాయతీ కార్యదర్శి కృష్ణమాచారి, కోఆప్షన్ సభ్యుడు కె.అంజిరెడ్డి, మహిళా సంఘం లీడర్ లూషమ్మ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో అందుబాటులోకి మార్కెట్ యార్డ్

మున్సిపల్ చైర్మన్ మధుమోహన్



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న చైర్మన్

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల గ్రామంలో నిర్మిస్తున్న మార్కెట్ యార్డ్ త్వరలో వినియోగంలోకి రానున్నట్లు మున్సిపల్ చైర్మన్ కాంటేకర్ మధు మోహన్ తెలిపారు. గురువారం ఏఈఈ కె.భార్గవ్‌రెడ్డితో కలిసి మార్కెట్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ నిధులు రూ.25 లక్షలతో ఈ మార్కెట్‌ను నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే 80 శాతం నిర్మాణ పనులు పూర్తి కావడం జరిగిందన్నారు. మిగిలిన పనులు పూర్తిచేసి అర్హులైన వారికి షెడ్లును అప్పగిస్తామన్నారు.

బండి సంజయ్‌కు సన్మానం



బండి సంజయ్‌ని సన్మానిస్తున్న శంకర్‌రెడ్డి

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్‌కు చెందిన కొలన్ శంకర్ రెడ్డిని బీజేపీలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించిన విషయం విదితమే. కాగా గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని శంకర్‌రెడ్డి కలిసి సన్మానించారు. రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు తనవంతు కృషిచేస్తానని వెల్లడించారు.

అసెస్‌మెంట్ వసూళ్లలో ప్రథమ స్థానం



ప్రశంసాపత్రం అందుకుంటున్న కరుణాకర్

హుడాకాంప్లెక్స్: దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని తొమ్మిది సర్కిళ్లలో 2022–23 సంవత్సరానికిగాను అసెస్‌మెంట్ వసూళ్లలో సరూర్‌నగర్ సర్కిల్ ప్రథమ స్థానంలో నిలిచిందని సరూర్‌నగర్ డివిజనల్ ఇంజినీర్ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ రఘుమారెడ్డి సరూర్‌నగర్ సర్కిల్ సూపరింటెండెంట్ కరుణాకర్‌బాబుకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అనంతరం కరుణాకర్‌బాబు మాట్లాడుతూ.. తమ సేవలను సంస్థ గుర్తించడం తమపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంతో పాటు సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేస్తున్నామన్నారు. సీజీఎం రంగారెడ్డి జోన్ ఆనంద్, సరూర్‌నగర్ సర్కిల్ ఇంజినీర్లు, చంపాపేట, ఇబ్రహీంపట్నం డివిజనల్ ఇంజినీర్లు సురేష్, యాదగిరి పాల్గొన్నారు.

కేంద్రానివి ప్రజావ్యతిరేక విధానాలు

- ప్రధాని మోడీ బడా వ్యాపారులకు లబ్ధి చేకూరుస్తున్నారు
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో పార్టీలో చేరుతున్న బీజేపీ నాయకులు

బడంగ్‌పేట్: కేంద్ర ప్రభుత్వం పేదల పాలిట శాపంగా మారిందని, బడా వ్యాపారులకు లబ్ధి చేకూర్చేందుకు.. సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తుందని టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి ఆరోపించారు. గురువారం సరూర్‌నగర్ డివిజన్‌కు చెందిన పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు బడంగ్‌పేట కార్పొరేషన్ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా.. వారికి రేవంత్ కండువాలు కప్పి ఆహ్వానించారు. మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖలీల్, డివిజన్ అధ్యక్షుడు గౌస్ పాషా, ప్రధాన కార్యదర్శి ఫరీద్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. నిత్యావసరా సరుకుల ధరలు పెరగడంతో పాటు కరోనా కష్ట కాలంలో పేదలు చాలా అవస్థలు పడ్డారని, కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గద్దె దింపితేనే ప్రజల కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు శివప్రసాద్, వర్కింగ్ ప్రసిడెంట్ గల్లన్, భాస్కర్, లడ్డు, రంజిత్, పులిగౌడ్, అఫ్జల్, ఖలీల్, ఇమ్రాన్, సుధాకర్‌గౌడ్, శంకర్‌యాదవ్, సతీష్, సత్యం, రెహమాన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

మీర్‌పేట: గుండెపోటుతో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి తోటి కాలనీవాసులు తమవంతు సహకారం అందించారు. మీర్‌పేట కార్పొరేషన్ నందిహిల్స్‌కు చెందిన శివ స్థానికంగా పాలు అమ్ముతూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. కొన్ని రోజుల క్రితం శివ గుండెపోటుతో మృతి చెందాడు. శివ మృతితో కుటుంబం పెద్దదిక్కు కోల్పోయింది. నిరుపేద కుటుంబం కావడంతో స్థానిక కాలనీవాసులంతా కలిసి రూ.2,12,500 జమచేసి శివ కూతురు పేరున బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఇట్టి డిపాజిట్ పత్రాలను గురువారం శివ కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులోనూ తమ సహకారం ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు నగేష్ యాదవ్, జగన్‌మోహన్‌రావు, దుర్గయ్య, నల్లా వెంకటేశ్వర్లు, రఘునాథరెడ్డి, బట్టు శేఖర్, వెంకటాద్రి యాదవ్, విక్కీసాగర్, రాంచందర్ యాదవ్, కృష్ణయ్య యాదవ్, రవికిరణ్, యాదగిరి రావు పాల్గొన్నారు.



ఎఫ్‌డీ పత్రాలను శివ కుటుంబానికి అందజేస్తున్న కాలనీవాసులు

ఘనంగా అనితారెడ్డి జన్మదిన వేడుకలు



అనితా దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ మాజీ కార్పొరేటర్ అనితా దయాకర్‌రెడ్డి డివిజన్ కార్యకర్తల మధ్య గురువారం తన నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి సుదర్శన్ ముదిరాజ్, కోశాధికారి రాఘవేంద్ర గుప్తా ఆధ్వర్యంలో అనితారెడ్డిని గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించారు. అనంతరం మాజీ వార్డు సభ్యులు లోడి నర్సింహ మాట్లాడుతూ.. అనితా దయాకర్‌రెడ్డి కార్పొరేటర్‌గా ఉన్నప్పుడు కాలనీలు, బస్తీల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని, యూజీడీ పైపులైన్లు, ట్రంక్‌లైన్‌లు, కమ్యూనిటీ హాళ్లు, సీసీరోడ్లు, మిషన్ భగీరథ పథకం కింద కొత్త వాటర్ పైపులైన్లు వేయించారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జంగారెడ్డి, ఇస్మాయిల్, బాలరాజుగౌడ్, నాగమణి, సాలమ్మ, సునీత, సంతోషి పాల్గొన్నారు.

మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



శాంతి హోమం నిర్వహిస్తున్న పండితులు

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్‌లోని శ్రీ బంగారు మైసమ్మ కాశీ వైద్యనాథేశ్వర స్వామి దేవాలయంలో గురువారం నూటొక్క కలశాలతో శుద్ధి, శాంతి హోమం నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించామని ఫౌండర్ ట్రస్టీలు బేర బాలకిషన్, ఆకుల అరవింద్ కుమార్ తెలిపారు. హోమం అనంతరం 500 మందికి అన్న ప్రసాద వితరణ, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దాతల సహకారంతో 422 రోజులుగా నిత్యాన్నదాన ప్రసాద వితరణ చేస్తున్నామని తెలిపారు. బ్రహ్మశ్రీ పాలెపు రాజేశ్వరశర్మ సమక్షంలో నిర్వహించిన ఈ శాంతి హోమంలో సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్‌కుమార్, మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనిత దయాకర్‌రెడ్డి, సరూర్‌నగర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకలో మేయర్

కందుకూరు: మండల పరిధిలోని సార్లరావులపల్లిలో గురువారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకుడు సంతునాయక్ కుమార్తె పుట్టిన రోజు వేడుకలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి, బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత హాజరై ఆశీస్సులు అందించారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు, ఎండీ.అఫ్జల్‌బేగ్, ఢిల్లీ శ్రీధర్‌ముదిరాజ్, గణేష్‌నాయక్, పాండురంగారెడ్డి, మహేందర్, ప్రభు, ఉపేందర్, శ్రీకాంత్, సాయి పాల్గొన్నారు.



వేడుకలో పాల్గొన్న మేయర్ పారిజాత తదితరులు

బాలాపూర్ ఇన్‌స్పెక్టర్‌గా వెంకట్ రెడ్డి



భాస్కర్‌కు వీడ్కోలు పలుకుతున్న స్టేషన్ సిబ్బంది. చిత్రంలో ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి

పహాడీషరీఫ్: బాలాపూర్ ఇన్‌స్పెక్టర్‌గా బి.వెంకట్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన బి.భాస్కర్ బదిలీ కావడంతో.. ఆయన స్థానంలో వెయిటింగ్‌లో ఉన్న వెంకట్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది, స్థానిక నాయకులు భాస్కర్‌కు వీడ్కోలు పలికారు. నూతన ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. బాలాపూర్ ఠాణా పరిధిలో శాంతిభద్రతల కోసం కృషి చేస్తానని చెప్పారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న మంత్రి సబితారెడ్డి

పహాడీషరీఫ్: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఆపన్న హస్తంగా మారిందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధి 18వ వార్డు శ్రీరాంకాలనీకి చెందిన రమేష్ అనారోగ్యానికి గురై స్థానిక కౌన్సిలర్ లక్ష్మీనారాయణ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. మంజూరైన రూ.60 వేల చెక్కును గురువారం బాధితుడికి ఆమె అందజేశారు. దీంతో పాటు గతేడాది బ్రెయిన్ సంబంధిత సమస్యతో బాధపడుతూ రూ.4 లక్షల ఎల్‌ఓసీ పొంది ఆరోగ్యం నయం చేసుకున్న రాము అనే వ్యక్తి కూడా మంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



రోడ్డు పనులను పరిశీలిస్తున్న మేయర్ పారిజాత

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ వెంకటాపూర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో పాటు పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో డీఈఈ జ్యోతి, స్థానిక నాయకులు శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.


జనాభాకు అనుగుణంగా వసతులు: ఎమ్మెల్యే



బాక్స్‌డ్రైన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హస్తినాపురం: నియోజకవర్గంలో రోజురోజుకూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎల్‌బీనగర్ శాసన సభ్యుడు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ రోడ్డులోని భీమానగర్ నుంచి బాలాజీనగర్ వందనపురి కాలనీ మీదుగా కేకే గార్డెన్స్ సమీపం నుంచి రెండు కోట్ల రూపాయలతో చేపట్టిన బాక్స్‌డ్రైన్ పనులను గురువారం డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్యంచారి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నిలిచిపోయిన బాక్సుడ్రైన్ పనులను వర్షాకాలంలోపు పూర్తిచేయాలని అధికారులు అభివృద్ధి పనులను పూర్తిచేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం



పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయమని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అన్మాస్‌పల్లిలో ఎమ్మెల్యే పర్యటించి రూ.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, రూ.42లక్షలతో నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను ప్రారంభించారు. రూ.20లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్ శంకర్‌తో కలిసి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ శంకర్, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, ఉప సర్పంచ్ అనిల్, నాయకులు నర్సింహగౌడ్, కృష్ణయ్య, లక్పతినాయక్, రమేశ్‌నాయక్, రాజుగౌడ్, కుమార్, జగన్‌గౌడ్, కార్యదర్శి హరీశ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.